BBC LEARNING ENGLISH

# Essential English Conversation

## వ్యక్తిగత సమాచారం అడిగి తెలుసుకోడం:

## నీ వయసెంత?

*This is not a word-for-word transcript*

**కల్యాణి**

హలో! బావున్నారా? Essential English Conversationలకి స్వాగతం! ఇంగ్లీషులో మాట్లాడుకోవడానికి తప్పనిసరి ఐన విషయాలని మీరిక్కడ నేర్చుకుంటారు. నా పేరు కల్యాణి. ఎదుటివారి వయసెంతో కనుక్కోవడం - ఇప్పుడు నేర్చుకుందురు గాని.

ఇదిగో ... వీరిద్దరూ ఏం మాట్లాడుకుంటున్నారో ఒకసారి విని చూడండి.

**Gina**
*How old are you?*

**Tom**
*I'm thirty-five. How about you?*

**Gina**
*I'm twenty-three.*

**కల్యాణి**

కాస్త కష్టంగా ఉందా ... మరేం పర్లేదు, దాన్ని చిన్న చిన్న ముక్కలుగా చేసి చూద్దాం ఉండండి ... మొట్టమొదటా ...

**జీనా 'నీ వయసెంతా?' 'How old are you?' అని టామ్‌ని అడిగింది. ఇదిగో, విని మీరూ అనండి.**

**Insert**
*How old are you?*

**కల్యాణి**

**అప్పుడు టామ్ , "నేను ముప్పై ఐదేళ్ల వయసు వాడిని" "I'm thirty-five." అన్నాడు. I'm…' అనే ప్రయోగాన్ని వాడి మన వయసు చెప్తాం. అంకెల సంగతంటారా – చాలా సులభం. eleven and twelve పదకొండు, పన్నెండు తర్వాత, 13 నుంచి 19 వరకూ ఉండే అంకెలు 'teen' అనే మాటతో పూర్తౌతాయి. So we say**


© British Broadcasting Corporation 2017

**Insert**

| | |
|---|---|
| పదకొండు | Eleven |
| పన్నెండు | Twelve |
| పదమూడు | Thirteen |
| పధ్నాలుగు | Fourteen |
| పదిహేను | Fifteen |
| పదహారు | Sixteen |
| పదిహేడు | Seventeen |
| పద్దెనిమిది | Eighteen |
| పంధొమ్మిది | Nineteen |

**కల్యాణి**

25 **అనడానికి** '**ఇరవై**' 'twenty' and 'five' '**ఐదు**' **అనే మాటల్ని కలుపుతాం,** so we can say 'twenty-five.' 47 **అనడానికి**, '**నలభై**' 'forty' and 'seven' '**ఏడు**' **అనే మాటల్ని కలుపుతాం**, so we can say 'forty-seven.'
**ఇరవై నుంచి తొంభై వరకూ ఉండే సంఖ్యలు ఇదిగో**

**Insert**

| | |
|---|---|
| ఇరవై | Twenty |
| ముప్పై | Thirty |
| నలభై | Forty |
| ఏభై | Fifty |
| అరవై | Sixty |
| డెబ్భై | Seventy |
| ఎనభై | Eighty |
| తొంభై | Ninety |

**కల్యాణి**

**అప్పుడు, టామ్ 'నేను ఇరవై ఐదేళ్లవాడిని.'** 'I'm thirty-five.' **అన్నాడు. విని మీరూ అనండి.**

**Insert**

*I'm thirty-five.*

**కల్యాణి**


© British Broadcasting Corporation 2017

**టామ్‌కూడా అదే ప్రశ్న అడగాలనుకున్నాడు, అందుకే "నీ సంగతేమిటి?"** "How about you?" **అని అడిగాడు. విని మీరూ అనండి.**

**Insert**
*How about you?*

**కల్యాణి**

**ఆఖర్న**, Gina 'I'm twenty-three' **నేను ఇరవై మూడేళ్ల దానినని టామ్‌తో చెప్పింది విని మీరూ అనండి.**

**Insert**
*I'm twenty-three.*

**కల్యాణి**

బాగుంది – ఇదిగో ఇక్కడ వీళ్లు కూడా ఒకరి వయసు గురించి మరొకరు అడిగి తెలుసుకుంటున్నారు. వినీ, మీరెలా అన్నారో గుర్తు చేసుకోండి.

*How old are you?*

*I'm seventeen. How about you?*

*I'm sixteen.*

*How old are you?*

*I'm fifty-eight. How about you?*

*I'm seventy-four.*

*How old are you?*

*I'm forty-two. How about you?*

*I'm twenty-six.*

**కల్యాణి**

Ok, **మరో సారి చేద్దామా, ఈ ఇంగ్లీష్ వాక్యాలను విని మీరూ అనండి.**

**Insert**


© British Broadcasting Corporation 2017

*How old are you?*

*I'm thirty-five.*

*How about you?*

*I'm twenty-three.*

**కల్యాణి**
సరే, ఈ ఇంగ్లీష్‌ని మీరెంత బాగా గుర్తు పెట్టుకున్నారో చూద్దాం! ఏదీ, ఈ తెలుగు వాక్యాల్ని ఇంగ్లీష్‌లో అనండి.

*నీ వయసెంత?*

*How old are you?*

*నేను ముప్పై ఐదేళ్లవాడి ని. నీ సంగతేమిటి?*

*I'm thirty-five. How about you?*

*నా వయసు ఇరవై మూడు.*

*I'm twenty-three.*

**కల్యాణి**
బ్రహ్మాండం – ఇంగ్లీష్‌లో **వయసుగురించి** ఎలా మాట్లాడాలో ఇప్పుడు మీకు తెలిసింది కదా. మరి **జీనా** ప్రశ్నకు జవాబివ్వండి. అదే ప్రశ్న తిరిగి అడగడానికి "How about you?" **అనడం మర్చి పోకండి.**

*How old are you?*

*I'm twenty-three.*

**కల్యాణి**
భలే చక్కగా చేశారే, ఇప్పుడు ఇంగ్లీష్‌లో ఎదుటివారికి ఎంత మంది వయసెంతో కనుక్కోగలరు కదా, మిత్రులతో కలిసి మీరు నేర్చుకున్నది సాధన చెయ్యండి. "**మీ సంగతేమిటి?**" **అని తిరిగి అడుగుతూ ఉండండి.** రోజు వారీ ఇంగ్లీష్‌ని నేర్పే మరిన్ని కార్యక్రమాల కోసం మమ్మల్ని మళ్లీ కలవండి. Bye!


© British Broadcasting Corporation 2017